విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

'విజ్ఞాన్స్' అధ్యాపకుడికి జాతీయ స్థాయి పేటెంట్

విశాలాంధ్ర-గుంటూరు: విజ్ఞాన్స్ యూనివర్సిటీ లోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ గోమతం మోహనాచార్యులకు జాతీయస్థాయి పేటెంట్ మంజూరైందని వైస్ చాన్సలర్ కార్యాలయం బుధవారం తెలియజేసింది. 'లాంగ్-టర్మ్ ఎడ్యుకేషనల్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండియన్ క్లాస్‌రూమ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్ ప్రోగ్రామ్స్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు ప్రముఖ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీస్ ఇండియన్ అథారిటీ పేటెంట్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిందని వెల్లడించింది. విజన్ 2030 ఆధారంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేదిశలో తరగతి గదిలో నిర్వర్తించాల్సిన భాష పాఠ్య ప్రణాళికలు, ఆచరణాత్మక తీరు తెన్నుల స్వరూప స్వభావాలను వివరించడం వలన పేటెంట్ లభించిందని తెలియజేసింది. పేటెంట్ రూపకల్పనలో జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, విద్యా జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాశాలలోని అధ్యాపకులతో సంయుక్తంగా ఇండియన్ పేటెంట్‌ను పొందారని పేర్కొంది. ప్రొఫెసర్ మోహనాచార్యులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అభినందించారు.

7న 'కేర్‌వెల్'లో 'ఉచిత మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఓల్డ్‌క్లబ్ రోడ్డు గుంటూరువారితోట 7వ లైన్‌లోని కేర్ వెల్ హాస్పిటల్‌లో గురువారం 'లివర్ సమస్యలు'పై ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్ భాష బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ డయాబెటాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగూర్ భాష ' ఫైబ్రో స్కాన్' ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారన్నారు. 83417 13713, 98547 57999 నెంబర్లను సంప్రదించి రిజిష్టర్ చేసుకోవాలని కోరారు.

అగ్నిప్రమాద బాధితుడికి సాయం

విశాలాంధ్ర, వినుకొండ: నియోజవర్గంలోని బొల్లాపల్లి మండలం హనుమపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బాణావత్ నాగులు నాయక్ ఇల్లు దగ్ధమైంది. టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి జీ.వీ. ఆంజనేయులు ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు జరపాల గోవిందు నాయక్ బాధితులకు ఆర్థిక సహాయం, వంట సామాగ్రి, దుస్తులు అందచేశారు. పల్ల మీసాల దాసయ్య, వంకాయలపాటి పేరయ్య ,ముంద్రు సుబ్బారావు, గోపాల్ నాయక్, నక్క వీరారెడ్డి, కంచు మాటి నరేష్ పాల్గొన్నారు.

ఎరువులు, పురుగు మందులు సీజ్

విశాలాంధ్ర, వినుకొండ: పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో లక్ష్మీ వీరాంజనేయ ట్రేడర్స్ లో వ్యవసాయ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఎరువులు అధిక ధరలకు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి,స్టాక్ రిజిస్టర్ కు షాపు లోని ఎరువులు,పురుగు మందుల్లో వ్యత్యాసం, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. సుమారు రూ. ఏడు లక్షల ముప్పై మూడు వేల విలువ చేసే ఎరువులు, పురుగు మందులు సీజ్ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిరెడ్డి తెలిపారు.

జాతీయ సమావేశాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గురజాల : బెంగళూరులో ఈ నెల 11న జరిగే ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల జాతీయ సమావేశమును జయప్రదం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ నేతలు కోరారు. మహాజన సోషలిస్టు పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురజాల నియోజకవర్గ ముఖ్యనాయకులు బుధవారం సమావేశం నిర్వహించారు. గుంటూరు ఉమ్మడి జిల్లా కన్వీనర్ కుచూపుడి సత్యం మాదిగ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఎమ్మెస్పీని బలోపేతం చేసి అందరికి సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం, రాజకీయా న్యాయం, అందించే ఏకైక పార్టీ ఎమ్మెస్పీ అని, అన్నివర్గాల ప్రజలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమాల ద్వారా సేవ చేసిన నాయకుడు మంద కృష్ణ మాదిగ అని అన్నారు. రాష్ట్ర నాయకులు మాతంగి సత్యం మాదిగ, పల్నాడు జిల్లా నాయకులు గద్దిపర్తి శ్రీనివాసరావు మాదిగ, పిడుగురాళ్ల మండల నాయకులు మీసాల బాబు మాదిగ, మాచవరం మండల నాయకులు లాజర్ మాదిగ, దాచేపల్లి మండల నాయకులు బాబు మాదిగ, దేవదాస్ మాదిగ పాల్గొన్నారు.

పన్నులు పెంచొద్దు

విశాలాంధ్ర, వినుకొండ: పురపాలక సంఘ ప్రత్యేక సమావేశాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు గల సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ షేక్ దస్తగిరి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. 2023-24 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు 2022-23 సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాల ప్రతిపాదనలు కౌన్సిల్ ముందుంచారు. 2022-23 ముగింపు నిల్వ 1029.64 లక్షలు, 2023-24 ముగింపు నిల్వ 1069.89 లక్షలుగా కౌన్సిల్ ఆమోదం కోసం సభ్యుల ముందుకు తీసుకువచ్చారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ పన్నులను పెంచకుండా చూడాలని, గ్రేడ్ 2 పరిధిలో ఉన్నటువంటి వినుకొండ మున్సిపాలిటీని గ్రేడ్ వన్ స్థాయికి తీసుకువెళ్లడం ద్వారా అత్యధిక నిధులు సేకరించవచ్చునని సభ ముందుకు తీసుకువచ్చారు. చెత్త సేకరణ కొరకు కొన్ని ప్రాంతాలకే పరికరాలు రాగ, వినుకొండ మున్సిపాలిటీకి రాకపోవడంపై ప్రశ్నించగా, రెండవ విడతలో వినుకొండ మున్సిపాలిటీకి పరికరాలు అందుబాటులోకి వస్తాయని మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు తెలియజేశారు.

ఎంటర్‌టైన్‌మెంట్‌కు జీ తెలుగు ...

విశాలాంధ్ర-గుంటూరు : జీ తెలుగు కొత్త ఏడాది 2023లో ఆడియన్స్‌కు అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ఓ సరికొత్త సీరియల్ని ప్రారంభిస్తోంది. అలాగే సూపర్‌హిట్ సినిమా బింబిసారను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం చేయబోతోంది. ఈ సినిమాను ఈ నెల 8న సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తోంది. చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి అనే సీరియల్ 9వ తేది నుంచి సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుంది. ఈ రెండింటితో కొత్త ఏడాది మొదటి వారంలోనే ప్రేక్షకుల కోసం అద్భుతమైన వినోదాన్ని సిద్ధం చేసింది జీ తెలుగు. ఈ సీరియల్ భాగ్యలక్ష్మి అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. భాగ్యలక్ష్మి ఉన్నత భావాలు గల అమ్మాయి. తనకు ఉన్నా లేకపోయినా ఎదుటివారికి ఎల్లవేళలా సాయం చేయాలనే మంచి మనసు కలిగి ఉంటుంది. ఎదుటివారి ఆనందమే తన ఆనందంగా బతుకుతుంటుంది.

ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా గేరా



విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) గుంటూరు జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావును ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల ఎస్టీయూ గుంటూరు జిల్లా శాఖ పక్షాణ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు తెలియజేశారు. గేరా మోహనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో తరఫున పోరాడుతామని తెలిపారు. సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు, నాయకులు వై.శ్యాంబాబు, ఎంపీ సుబ్బారావు, కొరివి అనిల్ కుమార్, సిహెచ్ ఉమా, పి.రమాదేవి, పేరేచర్ల శ్రీనివాసరావు, కేవీ రమణ, సిహెచ్ వెంకటేశ్వరరావు, షేక్ బాజీ తదితరులు మోహనరావుకు అభినందనలు తెలియజేశారు.

ప్రతిధ్వనించే ప్రజాకవి వేమన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు వారి గుండెల్లో నిరంతరం ప్రతిధ్వనించే ప్రజాకవి వేమన అని ఎమ్మెల్సీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. సంవత్సరాలు గడిచినా మన నాలుకపై నాట్యమాడుతున్న ఆయన పద్యాలే అందుకు సజీవ సాక్ష్యాలని పేర్కొన్నారు. శ్రీ బాలభారతి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రం సాంబిరెడ్డి సేకరించి విశ్వదాభిరామ వినురవేమ పేరిట పుస్తకీకరించిన వేమన పద్య రత్నావళిని అప్పిరెడ్డి బుధవారం బృందావన్‌గార్డెన్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ప్రజాకవి యోగి వేమన జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించడానికి జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మనిషి మనిషిగా జీవించే విధంగా మనుషులందరినీ తట్టి మేల్కొలపడానికి అక్షరాన్ని అణ్వాయుధంగా...పద్యాన్ని పాశు పతాస్త్రంలా మలిచిన వేమన పద్య రత్నావళి ఎంతగానో దోహదపడుతుందన్నారు. యర్రం సాంబిరెడ్డి మాట్లాడుతూ వానకు తడవని వారు, వేమన పద్యాన్ని వినని తెలుగువారు బహుశా ఉండరని అన్నారు. గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మాలపాటి మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అవరోధం కలిగిస్తున్న 'షాపింగ్' నిర్వాహకులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతూ ఉంటే షాపింగ్ మాల్స్ నిర్వాహకులు మాత్రం ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా మాల్స్ ముందు రోడ్లనే వారి సొంత పార్కింగ్ ప్రదేశాలుగా మార్చడాన్ని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాని ఖండించారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో అనేక షాపింగ్ మాల్స్ ముందు ట్రాఫిక్ రద్దీ వల్ల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ, నగరంలో పాత బస్టాండ్ సెంటర్ వద్దే అధిక సంఖ్యలో షాపింగ్ మాల్స్ ఉన్నాయని, చందనా బ్రదర్స్, ఆర్‌ఎస్ బ్రదర్స్, టైటానిక్ షాపింగ్ మాల్స్ నిర్వాహకులు రోడ్లనే పార్కింగ్ ప్రదేశాలుగా మార్చడం వలన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ రోడ్డులో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న షాపింగ్ మాల్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, ఏఐఎస్ఎఫ్ నేత సాయి తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీఓను ఉపసంహరించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : చంద్రబాబు నాయుడు, లోకేశ్‌కు వస్తున్న ప్రజా ఆదరణ చూసి వైసీపీకి వణుకు పుట్టి చీకటి జీఓ తీసుకువచ్చి బ్రిటీష్ సామ్రాజ్యవాదుల్లాగా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ, కందుకూరులో జన ప్రవాహం చూసి ఓర్వలేక జీవో 1 తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ నెల 27 నుంచి లోకేశ్ యువగళం పేరుతో కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు 400 రోజులు 4000 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేపడుతుంటే దురుద్దేశంతో చీకటి జీవో తీసుకొచ్చారన్నారు. తక్షణమే జీవోను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. దారా దాసు, ఢిల్లీ బెజ్జం రామకృష్ణారావు, ఇట్టా భాస్కర్, మండవ గోపాలరావు, కంచర్ల శివప్రసాద్ రావు, చాంద్ బాషా, బండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక హక్కు హరించడమే

విశాలాంధ్ర-భట్టిప్రోలు : రాష్ట్రంలో ప్రతి పక్షాలు రోడ్ షోలు, సభలు నిర్వహించకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధిస్తూ విడుదల చేసిన జీ.ఓ. 1 వెంటనే ఉపసంహరించుకోవాలని, ఈ ఉత్తర్వు ప్రతిపక్షాల ప్రజాస్వామిక హక్కును హరించటమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ఈ ఉత్తర్వు ద్వారా రాజ్యాంగం లోని ఆర్టికల్ 19 లోని భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను హరించటమేనని అన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు సభలకు వేలాదిగా ప్రజలు తండోప తండాలుగా రావటాన్ని జీర్ణించుకోలేని జగన్‌మోహన్‌రెడ్డి ఈ విధమైన జీ. ఓ. తేవటాన్ని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. కందుకూరు, గుంటూరు ఘటలను బూచిగా చూపి, రోడ్ షో, వీధి సభలు నిషేదించటం దారుణ మన్నారు. జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని సాయిబాబా డిమాండ్ చేశారు. కుక్కల వెంకటేశ్వరరావు, వేములపల్లి వీరాంజనేయులు, సాంబశివరావు, గణయ్య, కమలాకరరావు, రాయన ప్రసాద్, దీపాల ప్రసాద్, డోలా శివ కుమార్, బొర్రా మురళి, బాపారావు, నాగయ్య చౌదరి, వామనపల్లి కోటేశ్వరరావు, కొన్నిపాటి లోకానంద్, సయ్యద్ కలాం, బసవపున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

'వరికపూడిసెల' నిర్మాణానికి కృషి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : బొల్లాపల్లి మండలంలో దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా వరికపూడిసల ప్రాజెక్టు నిర్మాణం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బుధవారం వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నూతన పెన్షన్ మంజూరు, పెన్షన్ల పెంపుదల ప్రక్రియను ప్రారంభించేందుకు లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ పెన్షన్లను పెంచుటలోనూ పంపిణీ చేయుటలోనూ గత పాలకుల కంటే మెరుగైన సేవలు అందిస్తున్న ఘనత జగన్‌మోహన్ రెడ్డికి చెందుతుందని అన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో కాలయాపన చేయటం గాని దగా చేయడం కానీ ప్రస్తుత పాలనలో లేదన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు.

చట్టం అతిక్రమిస్తే చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్పీ వకుల్‌జిందాల్ హెచ్చరించారు. ఎస్పీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో పేకాట, కోడిపందేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే స్థావరాలను గుర్తించామన్నారు. ఆ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఉంటుందన్నారు. జిల్లాలో గతంలో కోడి పందాలలో పాల్గొన్న వారిని గుర్తించి మరోసారి కోడి పందేలలో పాల్గొనకుండా ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో 431, బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 112, చీరాల సబ్ డివిజన్ పరిధిలో 102 వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. క్షేత్రస్థాయిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని పేకాట, కోడి పందేలు, అసాంఘిక కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొంటే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బైండోవర్ మీరి ప్రవర్తించిన వారిని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి చట్టపరంగా శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లాలోని వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామచంద్రాపురం పంచాయతీ శివారులో కోడి పందేల స్థావరంపై వేటపాలెం ఎస్సై సురేష్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి కోడి పందేలు ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని, 10 బైక్ లు, రూ.1200 నగదును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. జె.పంగులూరు స్టేషన్ పరిధిలోని కొండమంజులూరు అంగన్వాడీ పాఠశాలలో జూదం అడుతున్నారన్న సమాచారంతో ఎస్సై తిరుపతిరావు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేసి 6 గురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.2,970 స్వాధీనం చేసుకున్నారని వివరించారు. చెరుకుపల్లి మండలం గుల్లపల్లి ఈఎస్ఆర్ నగర్ రైస్ మిల్లు వెనుక జరుగుతున్న పేకాట స్థావరంపై సెబ్ అధికారులు దాడిచేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని, రూ.2500 స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

హమాలీల కూలి రేట్లు పెంచండి

విశాలాంధ్ర-పెద కూరపాడు రూరల్ : ప్రజా పంపిణీ వ్యవస్థ లో పనిచేస్తున్న సివిల్ సప్లయూస్ ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ పిలుపులో భాగంగా పెదకూరపాడు బియ్యం గొడౌన్ వద్ద బుధవారం నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు.

శ్రీనివాసరావు మాట్లాడుతూ, కూలి రేట్లు అగ్రిమెంటు కాలపరిమితి ముగిసినా, నూతన అగ్రిమెంట్ చేయలేదన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పరగటి రాజు మాట్లాడుతూ, యాజమాన్యం చొరవ తీసుకొని కూలి రేట్లు పెంచాలని కోరారు. ఏఐటీయూసీ హమాలీల మండల కార్యదర్శి టి.ప్రసాదు, శేఖరు, నాగేశ్వరరావు, సుధాకర్, యెహోవా, కొండలు, రాజారత్నం, సాంబశివరావు, అనిల్, యాకోబు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

వైభవంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు : వాసవి క్లబ్ వనిత జాగృతి, గుంటూరు ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని బీహెచ్ డిగ్రీ కళాశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గులు, గాలిపటాలు, వంటల పోటీలు జరిగాయి. అధిక సంఖ్యలో మహిళలు,యువతలు హాజరయ్యారు. న్యాయనిర్ణేతలుగా బీహెచ్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసల్య, టీజేపీఎస్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ రాధా భాయ్ వ్యవహరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. జెడ్‌సీ మాజేటి లక్ష్మి, క్లబ్ ప్రెసిడెంట్ బి.శ్రీదేవి, సెక్రటరీ డి.కరుణశ్రీ, ట్రెజరర్ కె.నీలిమా పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం: సీపీఐ

విశాలాంధ్ర-భట్టిప్రోలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ఇచ్చిన జీఓ 1ను రద్దు చేయాలని సీపీఐ బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బలాజీ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును నొక్కాలని ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ విడుదల చేసిన జీఓను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కును రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని, ప్రతిపక్ష పార్టీలకు నిరసనలు తెలియజేసే హక్కు ఉందని ప్రభుత్వాలు తెలుసుకోవా లని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కంటక పాలనకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. సీపీఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు ఓబులశెట్టి రమేష్, టి. రాఘురాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరసింహం 'నడింపల్లి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: బ్రిటీష్ వారిని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరసింహం, గుంటూరు నగర మొదటి మున్సిపల్ చైర్మన్ నడింపల్లి నరసింహారావు అని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కొనియాడారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో నడింపల్లి జయంతి కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నడింపల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ చరిత్రలో ప్రప్రథమంగా 1992లో బ్రిటీష్ వారి ఆంక్షలను ఉల్లఘించి గుంటూరు పట్టణ పురపాలక సంఘ భవనంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురువేసిన ధీరశాలి నడింపల్లి అని ఆయన ప్రశంసించారు. నడింపల్లి ని గుంటూరు కేసరి అని ప్రజలు పిలుచుకునేవారని చెప్పారు. మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి మాట్లాడుతూ నడింపల్లి ప్రజ్ఞావంతుడని, బారిస్టర్‌గా, నాయకుడిగా, సాహసిగా ప్రజలందరి అభిమానం పొందారని అన్నారు.త రాజన్న, ఘనశ్యామాచార్యులు, జయశ్రీలు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చందోలు ఎస్ఐ రాజశేఖర్ సూచించారు.బుధవారం మండల పరిధిలోని చందోలు పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చెప్పారు.డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు పెండింగ్‌లో నున్న ఈ-చలనాలను వెంటనే చెల్లించాలని వాహనదారులకు సూచించారు.

కమ్యూనిస్టు సీనియర్ నేత రామచంద్రరావు కన్నుమూత

విశాలాంధ్ర-మంగళగిరి: నగరపాలక సంస్థ పరిధిలోని చిన్నకాకానిలో సీపీఐ సీనియర్ నాయకుడు కంకణాల రామచంద్రరావు (84) బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, గ్రామ నాయకులు గౌరనేని సాంబశివరావు, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తాడేపల్లి కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చేనేత విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి నాగేశ్వరరావు, బొర్రా మల్లికార్జునరావు, కుక్కమల్ల నాగేశ్వరరావు, కటారి జేసుదాస్ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జీఎస్టీ నుంచి చేనేతను మినహాయించండి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ క్యాలెండర్‌ను మంగళగిరి వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో చేనేత సంఘ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిం దని, ఆకలి చావులు ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రంగులు, నూలు, రసాయనాలు, ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా సహకార సంఘాలు మాస్టర్ వీవర్లు కార్మికులకు ఉపాధి చూపించలేని పరిస్థితి ఉందన్నారు. జీఎస్టీ నుంచి చేనేతను మినహాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో కేంద్రం రూ.10 వేల కోట్లు, రాష్ట్రం రూ.2 వేల కోట్లు కేటాయించాలని అప్కో సంస్థ ద్వారా చేనేత వస్త్రాలను మాత్రమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరి వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు జొన్నాదుల వరప్రసాద్(మణి), చేనేత వస్త్ర విక్రయదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెండెం శివరాం, కాసుల రవి, చేనేత పరిరక్షణకు కమిటీ కోశాధికారి పొట్లాబత్తుని లక్ష్మణరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాజవల్లి వెంకటకృష్ణ, బత్తూరి మోహనరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గొట్టిముక్కల బాలాజీ, నియోజకవర్గ కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు గోలి వెంకటేశ్వరరావు, సీపీఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, మునగాల హరిప్రసాద్, ఇమంది శ్రీనివాసరావు, వెనిగళ్ల సాంబశివరావు, గంజి పట్టాభి, బొడ్డు ఉమామహేశ్వరరావు, కౌతరపు మస్తాన్‌రావు, వంగర ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ ఇప్పించండి సారూ!
కక్షతో సర్పంచ్ నిలిపివేయించాడంటూ వృద్ధుడి ఆందోళన

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : సర్పంచ్ తనపై కక్షతో పింఛన్ నిలిపివేశాడని గిరిజన వృద్ధుడు మంగళవారం ఆరోపించాడు. మాచర్ల మండలం చింతల తండాకు చెందిన కేతావత్ నార్య నాయక్ గత రెండు సంవత్సరాలుగా పింఛన్ పొందుతున్నాడు. అయితే సర్పంచ్ కేతావత్ శ్రీను నాయక్‌కు నార్య నాయక్ మధ్య ఇటీవల ఓ విషయంపై వాదన జరిగిందని, దీనితో సర్పంచ్ తనపై కక్ష పెంచుకొని ఉద్దేశ్యపూర్వకంగా తన పింఛన్ నిలిపివేయించాడని బాధితుడు వాపోయాడు. పింఛన్ ఎందుకు ఇవ్వలేదని వలంటీర్‌ను అడిగితే సర్పంచ్‌ను కలవాలని సమాధానం చెబుతున్నాడని, సర్పంచ్‌ను కలిసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

ఆదాం కృషి మరువలేనిది

విశాలాంధ్ర-దాచేపల్లి : పేదల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి బండ్ల ఆదాం అని సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఆదాం వర్ధంతి జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి సీనియర్ నేత తెలనాకుల సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. రమణారెడ్డి మాట్లాడుతూ, బుర్రి సైదారెడ్డి, మందపాటి నాగిరెడ్డి ద్వారా కామ్యూనిస్ట్ పార్టీలో చేరి కామ్యూనిస్ట్ పార్టీ నిర్బంధ సమయంలో కొరియర్‌గా పనిచేసారన్నారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శిగా పనిచేసి జిల్లాలో పేదలకు సాగుభూమి నివేశన స్థలాలు పంపిణీ చేసారన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కొమెర వెంకటరావు, వేముల వెంకటరెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, బండ్ల క్రాంతి వాణి అజయ్, కోదండరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి, డాక్టర్ నారాయణ పాల్గొన్నారు.

బాబు పర్యటనను అడ్డుకోవడం అప్రజాస్వామ్యం

విశాలాంధ్ర, వినుకొండ: చిత్తూరు జిల్లా కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికమని టిడిపి పలనాడు జిల్లాఅధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు 'ఛీ' కొడుతూ చంద్రబాబు నాయుడు పర్యటనలకు, సభలు, రోడ్ షోలకు లక్షలాదిగా కదలి వస్తుంటే ఓర్వలేక జగన్ రాష్ట్రంలో అప్రజాస్వామిక విధానాలను అవలంభిస్తున్నాడని అన్నారు. జీవో తెచ్చి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించేందుకు జగన్ నియంతృత్వంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామిక వాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు.

పింఛన్ అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 7వ డివిజన్ 39వ సచివాలయం పరిధిలో కొత్తగా 20 మంది వితంతువులకు, వృద్దులకు పెన్షన్ మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్.సజీల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్లు అందజేశారు. మైనారిటీ నాయకులు హాజీ షేక్ షౌకత్, వెల్ఫేర్ సెక్రటరీ ముని నాయక్, అడ్మిన్ ఖాసీంబి, డివిజన్ అధ్యక్షులు సలీం, ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు ప్రాధాన్యం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం స్థానిక బ్రాడిపేట 1వ లైన్ లో రూ.50 లక్షలతో 600 మీటర్లు నిర్మాణం చేసిన సిసి రోడ్‌ను పరిశీలించి, నాణ్యత, కొలతలను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డ్‌లో సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉండి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న పలు రోడ్లను, మెరుగైన ప్రజారోగ్యం కోసం సిసి డ్రైన్ల నిర్మాణంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, పనుల వేగవంతంకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పనుల వేగంతోపాటు నాణ్యతా ప్రమాణాలు నూటికి నూరు శాతం పాటించేలా ఎమినిటి కార్యదర్శులు, ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

అనంతరం బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్ ఆక్యుపెన్సీకి దరఖాస్తు చేసుకున్న భవనంను పరిశీలించి, ప్లాన్ ప్రకారం నిర్మాణం ఉన్నదీ, లేనిది తనిఖీ చేశారు. పర్యటనలో సిటీ ప్లానర్ మూర్తి, ఈ.ఈ. సుందర్రామిరెడ్డి, డి.ఈ.ఈ. మహ్మద్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక అనంతరం స్థానిక కుందుల రోడ్‌లోని 117 వార్డు సచివాలయంను కమిషనర్ పరిశీలించారు. కార్యదర్శులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.

6, 7 తేదీల్లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: స్థానిక బృందాన్‌గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 6,7 తేదీలలో జరుగే రాష్ట్ర అథ్లెటిక్ పోటీలలో గెలిచిన ప్రథమ, ద్వితీయ స్థానములలో వచ్చిన వారు జాతీయ స్థాయిలో జరుగు పోటీలకు అర్హులని మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్.లాల్‌వజీర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లాల్ వజీర్ మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో పాత 13 జిల్లాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. పురుష క్రీడాకారులకు ఏపీ రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలోను, స్త్రీలకు ఎన్టీఆర్ స్టేడియం సమీపంలోని గెస్ట్‌హౌస్‌లో వసతి కల్పించినట్లు చెప్పారు. విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్, ఓవరాల్ ఛాంపియన్‌షిప్, మెన్స్ ఛాంపియన్‌షిప్, ఉమెన్ ఛాంపియన్‌షిప్‌లకు బహుమతులు ఉంటాయని లాల్‌వజీర్ వివరించారు. మార్చ్ ఫాస్ట్‌కు ప్రథమ, ద్వితీయ బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వివి సుబ్బారావు, నాగేంద్రప్పు, కాలేషావలి, చట్టు కోటేశ్వరరావు, నజీర్ తదితరులు ఉన్నారు.

హెచ్ఐవీ రోగులకు పండ్లు, నిత్యావసరాలు

విశాలాంధ్ర, వినుకొండ: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ తరపున బుధవారం హెచ్ఐవి పేషెంట్లకు పండ్లు, నిత్యవసర సరుకులు పంచిపెట్టారు. లిబరేషన్ పార్టీ పట్టణ కార్యదర్శి చిదంబరం , సహాయ కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ , ఏఐసిసిటియు కార్మిక సంఘం అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి ఫిరోజ్ మరియు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రోగికి ఆసుపత్రిలో పింఛన్ అందజేత

విశాలాంధ్ర, వినుకొండ: పట్టణంలోని 27వ వార్డు పరిధిలో నివసించే షేక్ లాల్బి అనారోగ్యంతో బాధపడుతూ నరసరావుపేట లోని శ్రీ దత్త హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న10 వ సచివాలయం అడ్మిన్ పి..ఆదిలక్ష్మి స్వయంగా వృద్ధురాలు వద్దకు వెళ్లి వైయస్సార్ పెన్షన్ నగదు 2750 అందజేశారు. ఆమె చేసిన ఈ సహాయం పట్ల వార్డు సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు, మరియు 27 వ వార్డ్ సచివాలయ కన్వీనర్ షేక్ మౌలాలి ఆమెను అభినందించారు.

యోగాతో అనారోగ్యానికి చెక్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో బుధవారం ఉద్యోగులకు యోగా శిక్షణ నిచ్చారు. హృషికేష్‌లో తర్ఫీదు పొందిన యోగా మాస్టర్ల శిక్షణ అందించారు. అనంతరం సంయుక్త కలెక్టర్ రాజ కుమారి మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ చొరవతో ఉద్యోగులకు యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన తరువాత రక్తపోటు, డయాబెటిస్, హైపెర్ టెన్షన్, బ్యాక్ పెయిన్, స్పాండిలైటిస్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయని, వాటి నుండి ఉపశమనం కల్పించడానికి యోగ ఒక మంచి సాధనంగా ఎంచుకొని ప్రతి రోజు శిక్షణ తరగతులు చేపట్టడం జరుగుతుం దని తెలిపారు. డీఆర్వో చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, ల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డియంఅండ్‌హెచ్ఓ డా.సుమయాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గంలోని పాతగుంటూరు శివారు ప్రాంతాలను అభివృద్ధి చేయటానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. బుధవారం 3వ డివిజన్ సుద్దపల్లిడొంక, ప్రగతినగర్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్‌లో సైడు కాల్వలు, రోడ్లు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. తాగునీరు కూడా పూర్తి స్థాయిలో కుళాయిలు లేకపోవటంతో ట్యాంకర్ల సరఫరా అదనంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. స్పందించిన ముస్తఫా మాట్లాడుతూ ప్రగతినగర్‌లో గతంలో కన్నా రెండేళ్ళ నుంచి కచ్చారోడ్లు, విద్యుత్ సౌకర్యం, కొన్ని వీధుల్లో కుళాయిలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దశలవారీగా మౌలిక సదుపాలయాలు కల్పించి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాల్వలు, రోడ్లు, తాగునీరు సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జీఎంసీ అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ పోలవరపు జ్యోతి, నూరి ఫాతిమా, డిప్యూటీ మేయర్ షేక్.సజీల, శివాలయం చైర్మన్ మాదాసు మాధవ, కార్పొరేటర్లు మహమూద్, ఆబీద్, షేక్.మీరావలి, వైసీపీ నాయకులు వెంకటేశ్వరరావు, రాచమంటి భాస్కరరావు, తోట ఆంజనేయులు, స్వర్ణలత తదితరులు ఉన్నారు.

పింఛనుదారులకు అండగా వైసీపీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: అవ్వా తాతలకు, వితంతు, వికలాంగ పింఛనుదారులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా అన్నారు. పాతగుంటూరు కాపు భవన్‌లో బుధవారం 8వ డివిజన్‌లోని పింఛనుదారులకు 'వైఎస్సార్ పెన్షన్ కానుక' కార్యక్రమం ద్వారా పెరిగిన పింఛను రూ.2750 అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ వృద్ధులు, వితంతు, వికలాంగులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, వైసీపీ ప్రభుత్వంలోనే సీఎం వైఎస్ జగన్ ప్రతి సంవత్సరం పెన్షన్ పెంచుకుంటూ వారికి ఆర్థిక ఆసరా అందిస్తున్నట్లు తెలిపారు. 8వ డివిజన్‌లో కొత్తగా 34 పింఛన్లు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యర్రి ధనలక్ష్మీ సాయి, తూర్పు మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, శివాలయం చైర్మన్ మాదాసు మాధవ, ఏఎంసీ డైరెక్టర్ కూరాకుల కోటేశ్వరరావు, వార్డు కన్వీనర్ పుల్లా కిషోర్ పాల్గొన్నారు.

చీకటి జీఓలతో ప్రజాస్వామ్యానికి తూట్లు: ఆంజనేయులు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి వస్తోన్న ప్రజాధరణను ఓర్చుకోలేక జగన్ రెడ్డి ప్రభుత్వం సభలు, సమావేశాలు, రోడ్ షోలను నియంత్రిస్తూ చీకటి జీఓలు తెచ్చి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు వైవీ ఆంజనేయులు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ముందుగా జీఓ నెం.1 కాపీని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతిమకు అందజేశారు. తదనంతరం జీఓ ప్రతులను పార్టీ శ్రేణులతో కలిసి తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ అర్ధరాత్రి విడుదల చేసిన జీఓతో ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకుల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ప్రభుత్వం పోలీసు భద్రతా వలయాల మధ్య కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను బలవంతంగా నియంత్రించడానికే రోడ్ షోలు, బహిరంగ సభలపై నిషేధాన్ని విధిస్తున్నారన్నారు. టీడీపీ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేశ్ పాదయాత్ర ప్రారంభం కాబోతున్న తరుణంలో ఇలాంటి చీకటి జీఓలతో కట్టడి చేయలేరన్నారు. ఇలాంటి జీఓల వల్ల జగన్ ప్రభుత్వం మరింతగా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని చెప్పారు. కార్యక్రమంలో భీమినేని వందనాదేవి, చౌట శ్రీనివాసరావు, ఆళ్ల సాంబయ్య, బత్తుల చంద్రశేఖర్, కటకం రామకృష్ణ, ఆళ్ల అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, జోరిగే శ్రీను, పొట్ల ఆంజనేయులు, మార్కెట్ రాజు, గద్దె అప్పారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్బంధకాండపై పోరుకు సిద్ధం కావాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధకాండపై పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు పోరుకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ పోలీస్ యాక్ట్ 1861 ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద జీవో ప్రతులను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును నొక్కాలని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ఇచ్చినటువంటి చీకటి జీఓ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

నియోజకవర్గ కార్యదర్శి చిన్నితిరుపతయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మాట్లాడేస్వేచ్ఛ ప్రతిపౌరుడికి రాజ్యాంగం కల్పించిందని, ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని ప్రతిపక్ష పార్టీలకు నిరసనలు తెలియజేసే హక్కు ఉందని ప్రభుత్వాలు తెలుసుకోవాలని అన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రకటిత ఎమర్జెన్సీని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రాక్షసపాలనకు ఘడియలు దగ్గరపడ్డాయని చెప్పారు. మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, తాడేపల్లి కార్యదర్శి కంచర్ల కాశయ్య, మోహన్ రావు, జువాది సాంబశివరావు, మరియదాసు, శ్రీనివాసరావు, చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిలీ చిరస్మరణీయులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అంధులకు విద్యాదానం చేసిన మహనీయులు బ్రెయిలీ చిరస్మరణీయులని, ఐక్యరాజ్యసమితి ప్రపంచ దేశాలన్నిటికి లూయిస్ బ్రెయిలీ జయంతిని బ్రెయిలీ డే గా జరపవలసిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి పేర్కొన్నారు. బుధవారం 214వ లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకొని విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సంయుక్త సంచాలకులు సిహెచ్ సువార్త అధ్యక్షతన బృందావన్ గార్డెన్స్ లోని విభిన్న ప్రతిభావంతుల వసతి గృహ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8 వేల వరకు అంధులు వున్నారని, వీరికి అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా బ్రెయిలీ లిపి ఉన్న ల్యాప్ టప్ లను అందించడం జరుగుతుందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉచిత కంటి పరీక్షా కేంద్రాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరు ఆత్మనూన్యతా భావంతో ఉండాల్సిన అవసరం లేదని తల్లి తండ్రులకు, పిల్లలకు సూచిస్తున్నానన్నారు. వీరు ఎవరి కంటే తక్కువ కాదని, సమాజంలో వీరి పట్ల వివక్ష లేదని, అందరికన్నా చాలా కష్టంతో, ఎవరు చేయలేని పనులు కూడా సాధించగల సత్తా అంధులలో ఉందని, దీన్ని సమాజం గుర్తించి వారికి ఇవ్వవలసిన సపోర్ట్ ఇస్తే వారి కుటుంబానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు బయోమెట్రిక్, ముఖ ఆధారిత హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలో బ్లైండ్ హెూమ్, కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కంప్యూటర్ ట్రైనింగ్, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంయుక్త కలెక్టర్‌ని కోరారు. కార్యక్రమంలో ఎస్.ఇ కార్పొరేషన్ ఇడీ ప్రేమ కుమారి, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల జాయింట్ సెక్రటరీని విధుల నుంచి తొలగించాలి

విశాలాంధ్ర, వినుకొండ: ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల జాయింట్ సెక్రటరీని విధులనుంచి తొలగించాలని ట్రైబల్ ప్రజా సమాఖ్య (టిపియస్) రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ విష్ణు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం వినుకొండ కొత్తపేట లోని ట్రైబల్ ప్రజా సమాఖ్య (టి పి యస్) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత మాసంలో విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల మూడవ జాతీయ క్రీడల నిర్వహణ కోసం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని,శిక్షణ పేరిట ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయిస్తే గిరిజన గురుకులం జాయింట్ సెక్రటరీ ఒక్క రోజు కూడా పౌష్టికాహారం అందించకుండా, శిక్షణ క్రీడల నిర్వహన పేరిట భారీ అవినీతి కు పాల్పడ్డారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన గిరిజన క్రీడాకారులకు నాసిరకం ఆహారం పెట్టి , ఎటువంటి మెనూ పాటించకుండా నిధులను ఖర్చు చేసినట్లు చూపించారు.దేశ వ్యాప్తంగా గిరి పుత్రులు ఈ జాతీయ క్రీడల్లో పాల్గొనడానికి వస్తే వారికి సరైన సౌకర్యాలు కల్పించకుండా నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిన కోట్ల రూపాయలను తప్పుదోవ పట్టించి అధికారులకి ప్రభుత్వానికి లెక్కలు చెప్పకుండా నిధులు అక్రమంగా నిధులు దుర్వోగమైనాయి కాబట్టి గిరిజన గురుకులాల జాయింట్ సెక్రెటరీని వెంటనే విధుల నుంచి తొలగించాలని మూడవత్ విష్ణు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్. గుంటూరు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయక్ రమణ, పండు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే జీవోను రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ఇచ్చిన 1861నాటి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జీవో కాపీలను బుధవారం గాంధీ పార్క్ దగ్గర దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ఇచ్చిన జీవో తక్షణమే రద్దు చేయాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ స్వతంత్రం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని, ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలిలని ప్రతిపక్ష పార్టీలకు నిరసనలు తెలియజేసే హక్కు ఉందని ప్రభుత్వాలు తెలుసుకోవాలని అన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కంటక పాలనకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటికి పోయే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తుందన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు, ఏఐటియుసి అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐవైఎఫ్ కార్యదర్శి గుండాల హర్ష, సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, యువరాజు, రాజా, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

గుంటూరు నగరం కొరిటిపాడు రెవిన్యూ గ్రామ పరిధిలో డి నెం:270/A4లో, డోర్ నెంబరు : 1-3-23/8, VIDE, ASS.NO: 1021203457 గా గల రేకుల పంచ కలిగిన 566-11 చదరపు గజాల స్థలం గురించి ప్రకటన.

నా క్లయింటు **మర్రి పీగయ్య** కుమారుడు **శ్రీనివాసరావు,** కండ్లకుంట గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, గారి సంజాయిషీ పొంది ఈ యొక్క బహిరంగ ప్రకటన ద్వారా తెలియపరిచే విషయాలు :

నా క్లయింటు పైన పేర్కొన్న ఆస్తి గురించి దాని యొక్క హక్కు దారుడు అనుభవ దారుడు స్వాధీనం కలిగిన వ్యక్తి శ్రీమొగిలి వెంకటయ్య గారి కుమారుడు రవిబాబు (డాక్టర్‌గారు) కృష్ణ నగర్, గుంటూరు సిటీలో బేర సారాలు సాగించి కొనుగోలు ఖాయ పరచుకొని చట్ట ప్రకారం రిజిస్టరు చేయించు లాగున ఒప్పందం చేసుకొనుట జరిగినది. ముందు ముందు ఎటువంటి పేచీలు రాకుండా నిర్వివాద ఆస్తి చూపు లాగున, సదరు పైన తెలిపిన ఆస్తి విషయంలో ఎవరి కైనా ఎట్టి పేచీలు, అభ్యంతరములు ఉన్నయెడల ఏవైనా అన్యాక్రాంతములు సదరు ఆస్తిపై కలిగిన అభ్యంతరముగా సదరు ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 7 దినములలోగా, నా క్లైంటు ను కానీ, వారి వకీలు నైనా నాతో గాని, రాతపూర్వకంగా, మాటల ద్వారా చెప్పుకోన వచ్చును. గడవు తర్వాత దుర్బుద్ధితో వచ్చిన పేచీలు, అభ్యంతరములు పరిగణలోనికి తీసుకోలేరని తెలుపుచున్నాము.

కె.వి రంగారావు, న్యాయవాది
మాచర్ల- 422426.

మహారాజశ్రీ గౌరవనీయులైన మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు
(ఏ.పి. స్టేట్, ప్రస్తుతం పల్నాడు జిల్లా, మాచర్ల మండలం మరియు టౌన్)
E.A. No. 116/2022, E.P.No.10/2016, O.S.No.207/2012

బిట్వీన్ :
కేళం వెంకటేశ్వర్లు - క్లెయిమ్ పిటీషనర్
మరియు
1) దుర్గెంపూడి సాంబిరెడ్డి
2) భూసాని శ్రీను ఉరఫ్ శ్రీనివాసరావు
- రెస్పాండెంట్స్, డి.హెచ్ఆర్/ జె.డి.ఆర్

టు :
రెస్పాండెంట్ నెం.2/జె.డిఆర్:
భూసాని శ్రీను ఉరఫ్ శ్రీనివాసరావు తండ్రి **ముసలయ్య,** నివాసం జమ్మల మడక గ్రామము, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా.

ఈ క్లెయిమ్ పిటీషన్ లోని క్లెయిమ్ పిటీషనర్ నీపై మరియు రెస్పాండెంట్ నెం.1/డి. హెచ్ ఆర్ పై తెలిపిన కోర్టు నందు దాఖలు చేయగా సదరు కోర్టు వారు పై తెలిపిన క్లెయిమ్ పిటీషన్ ను నీ యొక్క హాజరు కొరకు **ది.20-01-2023** నకు వాయిదా వేసి ఉన్నారు. సదరు తేదీన **ఉదయం 10:30 గంటలకు** పై క్లెయిమ్ టిషన్ నందు శ్రీకోర్టు వారి ముందు నీవు స్వయముగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరు పడి నీ అభ్యంతరములు తెలుపుకొనగలరు. నీవు **ది.20-01-2023**న సదరు క్లెయిమ్ పిటిషన్ నందు హాజరు పడని ఎడలపై తెలిపిన క్లెయిమ్ పిటిషన్‌ను నీ పరోక్షమున తీర్మానము చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
షేక్ గాలిబ్ సాహెబ్, అడ్వకేట్
మాచర్ల పట్టణం, పల్నాడు జిల్లా

స్టేజి నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-నరసరావుపేట: కోటప్ప కొండలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం రూ.7 లక్షల వ్యయంతో స్టేజి నిర్మాణానికి సహకరించిన రాష్ట్ర బులియన్ మార్చెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయకుమార్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ శివ శంకర్‌లు అభినందించారు. కోటప్ప కొండ లోనోతనంగా నిర్మిస్తున్న యాంపీ ధ్దియటర్ స్టేజీ కి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శంఖు స్థాపన చేశారు.

మహారాజా శ్రీ గౌరవనీయులైన మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు
(ఏ.పి. స్టేట్ ప్రస్తుతం పల్నాడు జిల్లా మాచర్ల మండలం మరియు టౌన్)
E.A. No.114/2022, E.P.No.10/2016, O.S.No.207/2012.

బిట్వీన్ :
1) బూసాని మహేంద్రవర్మ 2) బూసాని అను (ఇరువురు మైనర్లు అయినందున తల్లి మరియు గార్డియన్ అయిన బుసాని మల్లేశ్వరి భర్త భూసాని శ్రీను వాసరావు రిప్రజెంట్ చేయడమైనది
- క్లేయిమ్ పిటిషనర్స్
మరియు
1) దుర్గెంపూడి సాంబిరెడ్డి,
2) భూసాని శ్రీను వురఫ్ శ్రీనివాసరావు,
- రెస్పాండెంట్స్/ డి.హెచ్.ఆర్/ జె.డి.ఆర్

టు :
రెస్పాండెంట్ నెం. 2/జె.డిఆర్:
భూసాని శ్రీను ఉరఫ్ శ్రీనివాసరావు తండ్రి **ముసలయ్య,** నివాసం: జమ్మల మడక గ్రామము, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా.

ఈ క్లేయం పిటిషన్ లోని క్లేయం పిటిషనర్స్ నీపై మరియు రెస్పాండెంట్ నెం.1/డి.హెచ్.ఆర్ పై పై తెలిపిన కోర్టు నందు దాఖలు చేయగా సదరు కోర్టు వారు పై తెలిపిన క్లయం పిటిషన్‌ను నీ యొక్క హాజరు కొరకు **ది.20-01-2023**నకు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన **ఉదయం 10:30 గంటలకు** పై క్లేయం పిటిషన్ నందు శ్రీ కోర్టు వారి ముందు నీవు స్వయముగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరు పడి నీ అభ్యంతరములు తెలుపుకొన గలరు. నీవు **ది. 20-01-2023** న సదరు క్లేయం పిటిషన్ నందు హాజరు పడనీయడల పై తెలిపిన క్లేయం పిటిషన్‌ను నీ పరోక్షమున తీర్మానము చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
షేక్ గాలీబ్ సాహెబ్, అడ్వకేట్
మాచర్ల పట్టణం, పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No. 404/2019

బిట్వీన్ :
గన్నా వెంకటేశ్వర్లు - వాది.
వర్సెస్
సయ్యద్ జమీర్ మరియు ఇతరులు - ప్రతివాదులు.

టు,
డిపెండెంట్ నెం.1
సయ్యద్ జమీర్ తండ్రి అజీమ్, R/o. చిన్న బజారు, మీరు మసీదు దగ్గర, ఓల్డ్ టౌన్, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్లేయింటు పరిహారములు కోరుచూ మీపై దావా దాఖలు చేసియున్నాడు. దావాలో మీకు ఎన్ని సార్లు సమన్లు పంపించినా ముట్టి ఉండలేదు. మీకు సమన్లు జారీ నిమిత్తము శ్రీ కోర్టు వారు **ది.06-02-2023**కి వాయిదా ఇచ్చి యున్నారు. కనుక సదరు వాయిదా తేదీన **ఉదయం 10:30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని ప్లీడర్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేదీ : 06-02-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎండపల్లి కృష్ణమూర్తి
వాది తరపు అడ్వకేట్
మాచర్ల, పలనాడు జిల్లా.
సెల్ నెం. 988 511 4508.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No. 256/2018

బిట్వీన్ :
దుర్గంపూడి మరియరాణి - వాది.
వర్సెస్
పగడాల వెంకటేశ్వర్లు (డైడ్) రిప్రజెంటెడ్ బై హిస్ఎల్.ఆర్స్, పగడాల మంగమ్మ మరియు ఇతరులు - ప్రతివాదులు.

టు
డిపెండెంట్ నెం : 2
పగడాల అశోక్ తండ్రి (లేట్) వెంకటేశ్వర్లు R/o. వెల్దుర్తి గ్రామం మరియు మండలం, (గుంటూరు జిల్లా) పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్లేయింటు పరిహారములు కోరుతూ మీపై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ ముట్టి ఉండలేదు. మీకు సమన్లు జారీ నిమిత్తము శ్రీ కోర్టువారు **ది.24-01-2023**కి వాయిదా ఇచ్చియున్నారు. సదరు వాయిదా తేదీన **ఉదయం 10:30 గంటలకు** పైకోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని ప్లీడర్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది. 24-01-2023.
(శ్రీ పోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)
ఎండపల్లి కృష్ణమూర్తి
వాది తరపు అడ్వకేట్
మాచర్ల - సెల్ నెంబర్ 9885114508.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No:37/2022 in O.S.No: 599/2018

బిట్వీన్ :
బండి కాంతారావు - D.Hr
మరియు
బండి వెంకటేశ్వర్లు - J.Dr

టు,
బండి వెంకటేశ్వర్లు, S/o. అనంతరాములు R/o. ముటుకూరు గ్రామం, దుర్గి మండలం పల్నాడు జిల్లా, ఏపీ

పై నెంబరు E.P లో D.Hr E.P పరిహారములు కోరుచూ దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టియుండలేదు. మీకు నోటీసులు జారీ నిమిత్తం శ్రీకోర్టు వారు **ది:02-02-2023**కి వాయిదా యిచ్చియున్నారు. సదరు వాయిదా రోజున **ఉదయం 10.30గం॥లకు** పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

వాయిదా తేది : 02-02-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు మేరకు)
పఠాన్ చిన మస్తాన్
D.Hr తరపు న్యాయవాది
మాచర్ల పల్నాడు జిల్లా, ఏపీ
సెల్ : 9866082828

కోర్టు నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No:30/2022

Between:
చెన్నుబోయిన ఆదినారాయణ ......వాది
మరియు
గుడిపాటి దేవయ్య వగైరాలు ...ప్రతివాదులు

టు,
D-3: అర్లగడ్డ సామ్రాజ్యం.లేటు అర్జున,నివాసం.లాం జొన్నలగడ్డ గ్రామము,గుంటూరు (రూరల్ మండలం & జిల్లా)

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 27-01-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చుమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-01-2023

V. వెంకటేశ్వర్లు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు.

ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

విశాలాంధ్ర - బాపట్ల : గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందని జిల్లా కలెక్టర్ కె. విజయకృష్ణన్ స్పష్టం చేశారు. సంతమాగులూరు, నగరం మండలాలలోని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సచివాలయాల సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలన్నింటిపై కనీసం అవగాహన ఉండాలన్నారు. అలాగే ప్రభుత్వ సేవలన్నింటిని ప్రజలకు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ప్రపంచదేశాలలో ఎక్కడాలేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ప్రజల వద్దకే పరిపాలన వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలపై సర్వేలు చేయించడం, అర్హులైన వారిని గుర్తించి పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నుంచి జారీచేసే జనన, మరణ, వివాహ, నివాస, కుల ధృవీకరణ పత్రాలు సకాలంలో పౌరులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులు సచివాలయాలలోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాలలో ఉద్యోగం పొంది ప్రజలకు సేవలందించకుండా ఏమి చేస్తున్నారని పలువురిని నిలదీశారు. పౌరులతో మంచిగా మెలగాలని, మీ పనితీరు మార్చుకుని, మంచిపేరు పొందాలన్నారు. సకాలంలో సచివాలయాలకు చేరాలని, పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. పరిపాలన వ్యవస్థ, ప్రభుత్వ సేవలన్నీ సచివాలయాల ద్వారానే జరుగుతున్నందున నిబద్ధతతో పనిచేయాలని డిజిటల్ అసిస్టెంట్లకు ఆమె మార్గనిర్దేశం చేశారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహిళల జీవనోపాధికి రుణాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - బాపట్ల : పొదుపు మహిళల జీవనోపాధి వృద్ధికి అవసరమైన యూనిట్లను అధికారులు తక్షణమే గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కె. విజయకృష్ణన్ ఆదేశించారు. డీఆర్డీఏ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెరటికోళ్ల పెంపకం, డెయిరీఫాం, గొర్రెలు, మేకల పెంపకానికి అధికంగా రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 25 మండలాలు ఉండగా ఒక్కో మండలం పరిధిలో 500 పెరటికోళ్ల యూనిట్లు మంజూరు చేయించాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 2,500 గేదెల యూనిట్లు స్థాపించేలా చూడాలన్నారు. మేకలు, గొర్రెలు, పొటేళ్ల యూనిట్లు మరో 2,500 మంజూరు చేయించాలన్నారు. యూనిట్లు సత్వరమే విడుదల చేస్తే పొదుపు మహిళలు త్వరగా లబ్ధిపొందే వెసులుబాటు ఉంటుందన్నారు. జనవరి మాసంలో 305 గేదెల యూనిట్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నామని అధికారులు కలెక్టరు దృష్టికి తెచ్చారు. బడుగు వికాసం పథకం కింద జిల్లాలో 625 యూనిట్లు స్థాపించాలన్నారు. 910 దరఖాస్తులు రాగా 206 మందికి వివిధ రకాల యూనిట్లు గ్రౌండింగ్ చేయడానికి బ్యాంకులు అనుమతించడంపై ఆరాతీశారు.

LOSS OF PASSPORT

I, **KURAPATI SHAILENDRA** S/o **Mahendra Pal,** residing at Postal Colony, Guntur-522002, Andhra Pradesh, India. I have a Indian Passport bearing No.**L7177940** which was issued on 13-02-2014. Date of Expiry 12-02-2024, Place of Issue Hyderabad. I lost my Original Passport when I went to xerox shop to take xerox copies of Passport, while I reached xerox shop at Aala Hospital, Amaravathi Road, Guntur. I realize that my Passport was missing on **26-12-2022.** If anybody found it please inform above address. **Cell: 9866259788.**

CHANGE OF NAME

I, **SUKAVASI NAGESWARARAO** (Old Name) S/o. SUKHAVASI SUBBA RAO, R/o. D.No.1-147, Pamidivaripalem Village, Pedanandipadu Mandal, Guntur District - 522112, A.P., have changed my name to **SUKHAVASI NAGESWARARAO.** Hereafter my name is known as **SUKHAVASI NAGESWARARAO.**

CHANGE OF NAME

I, **BATCHU GOPI KRISHNA** S/o.(Late) **VENKATA RAVI KUMAR BATCHU** (Old Name), R/o. Flat No.F2, Garden Apartment, Brundavan Gardens, Guntur - 522006, Guntur District, A.P., have changed my name to **CHUKKAPALLI GOPI KRISHNA** (New Name) S/o.(Late) **CHUKKAPALLI RAMBABU.** Hereafter my name is known as **CHUKKAPALLI GOPI KRISHNA** (New Name) S/o.(Late) **CHUKKAPALLI RAMBABU.**

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం మరియు గ్రామం, డోరు నెం. 2-24రు కాపురస్తులు (లేటు) **మొగల్ మౌలాలి** గారి కుమారుడు **మొగల్ బాజి (సెల్ : 93393 92534)** అను నేను నా పేరిట గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం మరియు గ్రామం, శాంతిపేట మెయిన్ రోడ్డు నందలి 243 చదరపు గజముల ఆస్తి యొక్క విక్రయ దస్తావేజు **నెం.1149/2001** (ఫిరంగిపురం ఎస్ఆర్ఓ.) ఒరిజినల్‌ను ఒక కవరులో పెట్టుకుని **ది.20-12-2022**న నా ఇంటి వద్ద నుండి ఫిరంగిపురం సెంటర్‌కు ఆటోలో జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

GENERAL NOTICE

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR
I.P.No.97 / 2022

Between :
(1) Jidugu Markandeyulu, S/o.Venkata Narayana, 44 years, R/o.D.No.1-188, Etukuru village, Guntur Rural Mandal, Guntur district, **(2) Pallapu Venkates warlu, S/o.Veera Raghavulu,** 62 years, R/o.D.No.25-4-132, 5th line, Ramanama Keshtram, R. Agraharam, Guntur and (3) **Tholuchuri Radha Krishna, S/o. Venkata Ramanaiah,** 52 years, R/o.D.No. 8-18, Bonthapadu village, Etukuru Post, Guntur Rural Mandal, Guntur district.
- Petitioners
and
(1) Smt. Javvadi Venkayamma, W/o.Hema Rao, 72 years, R/o.Lemallepadu village, Vatticherukuru Mandal, Guntur district, presently residing at C/o.Syed Allabakshu, Flat No. 101, Lakshmi Nilayam, 4th line, Devapuram, Guntur, **(2) Muppa Yaswanth Chowdary, S/o.Sambasiva Rao,** 26 years, R/o.D.No.2-20C, Lemallepadu village, Vatticherukuru Mandal, Guntur district and (3) The Official Receiver, District Court Complex, Guntur.
- Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనర్ 1వ Respondent ను ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేసి 1వ Respondent 2వ Respondent పేరున రిజిష్టర్ చేసిన విక్రయ **దస్తావేజు నెం.2236/2022**ను రద్దు చేయ మని కోరుతూ ఐ.పి.ని దాఖలు చేయగా సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యడల తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టువారు **ది.30-01-2023**కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున **ఉదయం గం.10-30ని.లకు** పై కోర్టు వారి ఎదుట ఆక్షేపణలు ఉన్నవారు స్వయంగా కానీ వకీలు గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ : 30-01-2023.

B. Ramesh,
Advocate for Petitioners, Guntur,
Cell No:9000840043.

21, 22 తేదీల్లో విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర, తెనాలి: అభ్యుదయ రచయితల సంఘం 19వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని పాఠశాల, కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వానసంఘం కార్యవర్గ సభ్యుడు ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి తెలిపారు. తెనాలి సిపిఐ కార్యాలయంలో అరసం ఆధ్వర్యంలో ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో కృపాచారి మాట్లాడారు. అరసం ప్రతిష్ఠాత్మకంగా ఫిబ్రవరి 11, 12 వ తేదీలలో తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరగనున్న అరసం 19వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని పాఠశాల, కళాశాల విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 21, 22 తేదీలలో ఉదయం తాలూకా జూనియర్ కళాశాలలో జరుగనున్న ఈ పోటీలలో 8 నుండి 10 వ తరగతి విద్యార్థుల కేటగిరిలో కథ చెప్పండి, వ్యాస రచన, వక్తృత్వం మూడు విభాగాలలో పోటీలను నిర్వహిస్తారన్నారు. 'పుస్తక పఠనం-ప్రయోజనాలు' అనే అంశంపై మూడు పేజీలు మించకుండా 45 నిముషాలలో వ్యాసం రాయాలి. వక్తృత్వ పోటీలలో భాగంగా 'స్వాతంత్ర్యోద్యమంలో తెనాలి ప్రాముఖ్యత' అనే అంశంపై 8 నిముషాలలోపు ప్రసంగించాలి. ప్రతి కేటగిరిలో ఒక్కో పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలి. ఈ విభాగంలోని ప్రతి అంశంలో రూ. 1000 (ప్రథమ), 750 (ద్వితీయ), 500 (తృతీయ) బహుమతులు ఉంటాయి. ఇదే విధంగా ఇంటర్, డిగ్రీస్థాయి కళాశాల విద్యార్థులకు సాహిత్య క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం పోటీలు జరుగుతాయి. ప్రతి అంశంలో ఒక్కో కళాశాల నుండి ఇద్దరు మాత్రమే పాల్గొనాలి. తెలుగు భాష, సాహిత్యాలకు సంబంధించిన ప్రశ్నలు క్విజ్‌లో ఉంటాయి. 'తెనాలి పరిసర ప్రాంత ఆధునిక రచయితలలో 'మీకు నచ్చిన ఒక కథా రచయిత' గురించి వ్యాసం రాయాలి. వక్తృత్వంలో భాగంగా 'గురజాడ దేశభక్తి గేయం-విశిష్టత' అనే అంశంపై ప్రసంగించాలి. అరసం ఆహ్వాన సంఘ కార్యవర్గ సభ్యులు గోగినేని కేశవరావు, షేక్ అబ్దుల్ హకీం జాని, దేవిశెట్టి కృష్ణారావు, కొండ మూది రమేష్‌బాబు, నారాయణ ప్రసాద్ పాల్గొన్నారు. వివరాలకు 9177174389, 7729971471 సంప్రదించాలన్నారు.

21వ వార్డులో 'ఇదేం ఖర్మ'

విశాలాంధ్ర-పొన్నూరు : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే, సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పొన్నూరు పట్టణంలోని 21వ వార్డులో బుధవారం సాయంత్రం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై వివరించారు. వైకాపా పాలనలో నిత్యవసర ధరల పెరుగుదల, కరెంటు చార్జీలు, గ్యాస్ చార్జీలు రవాణాచార్జీలు చెత్త పన్ను తదితరాలపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇదేం కర్మ కార్యక్రమంలో ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ప్రజలు ప్రభుత్వంపై విసిగి చెందామని బహిరంగంగా కార్యక్రమంలో ఆరోపించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తెదేపాను గెలిపించాలని ధూళిపాళ్ల ప్రజలను కోరారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వం లక్ష్యం మని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ ప్రజా రంజక పాలనను అందిస్తున్నారని దీంతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. సుదీర్ఘ పాదయాత్రలో సీఎం వైఎస్ జగన్ అవ్వ, తాతలకు ఇచ్చిన మాట ప్రకారం విడతల వారీగా పెన్షన్ సొమ్మును పెంచుతున్నారని, దానిలో భాగంగా మూడవ సారి మరో రూ.250 పెంచి ప్రస్తుతం రూ.2,750 రూపాయలను అందిస్తున్నారన్నారు.అర్హత ఉంటే చాలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని అన్నారు.నాడు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి వచ్చేదని, ఇప్పుడు ప్రతి నెల 1వ తేదీన తెల్లవారుజామునే వలంటీర్ ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరినాథ్ బాబు, జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, డీసీఎంఎస్ చైర్మన్ భాగ్యలక్ష్మి మధన్, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, తహశీల్దార్ ఎం.శిరీష, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతే తమ లక్ష్యం: డొక్కా

విశాలాంధ్ర-ఫిరంగిపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతే తమ లక్ష్యంగా పనిచేస్తామని గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాదరావు అన్నారు. దీర్ఘ కాల స్నేహితుడై ఫిరంగిపురం అల్లంవారి పాలానికి చెందిన కొమ్మా లింగారావు తల్లి అనారోగ్యంతో ఉన్న సామ్రాజ్యమ్మను బుధవారం మండల నాయకులు, పెద్దలతో కలిసి లింగారావు కుటుంబాన్ని సందర్శించి తన ఆరోగ్య పరిస్థితులను డొక్కా అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఏ పథకాలు ప్రవేశ పెట్టినా పేద ప్రజల సంక్షేమం కోసమేనన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుంటే ఓర్వలేని ప్రతి పక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట ప్రకారం పించన్‌ను పెంచుకుంటూ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశయం రాష్ట్ర పాలనను ముందుకు తీసుకెళ్తున్నారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను గెలిపించుకొనేందుకు తాడికొండ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి పార్టీ పటిష్టతకు ఐక్యంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు చీరలు, చింతపండు, నూనెలు పంపిణీ కార్యక్రమానికి వచ్చి గిఫ్టులు పంచడం సరైన నిర్ణయం కాదని చంద్రబాబు రాకతో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారి పూర్తి భాధ్యత చంద్రబాబుదేనని వైకాపాకు సంబంధం లేని తొక్కిసలాట కారణాలను వైకాపాపై బురద జల్లే విధానాలు మానుకోవాలని రాజకీయ సభలు కంటే ప్రజల ప్రాణాలే తమ పార్టీకి ముఖ్యమని తెలియజేశారు. రాజకీయాలకు అనేక మార్గాలున్నాయని ప్రజల ప్రాణాలతో కాదని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ఎంపిపి షేక్. షహెలా నర్గీస్, జడ్పిటిసి దాసరి కత్రేణమ్మ, మండల వైకాపా నాయకులు షేక్.సలీమ్, కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, దాసరి సురేష్‌బాబు, పెరికల చిన్న, తిప్పారెడ్డి రామకృష్ణారెడ్డి, డేవిడ్, సత్యం, ఇశ్రాయేలు, మస్తాన్‌వలి, షేక్. చిన్న సుభానీ, నాగిరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో హిట్లర్ పాలన: కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో హిట్లర్ పాలన కొనసాగుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) అన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల జీవోలపై, కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటున్న ప్రభుత్వ వైఖరిని నిరసినగా బుధవారం స్థానిక లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జీవో కాపీలను తగులుపెట్టి నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ లతో మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామో అరణ్యంలో ఉన్నామో తెలియట్లేదు అని, తన అసమర్ధతను కప్పిపుచ్చుకోటానికి ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు అన్నారు. ప్రతిపక్షాలపై నిర్బంధాలు, అరెస్టులు, అక్రమ కేసులు, పాదయాత్రలు, ర్యాలీలపై నిషేధాలు విధిస్తూ నియంతలా ప్రవర్తిస్తున్నాడు అని, ఈ విషయాలన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అని నియంత పాలకులను ఇంటికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర పార్టీ అధక్షులు డేగల ప్రభాకర్, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వరప్రసాద్, ముత్తినేని రాజేష్, సుఖవాసి శ్రీనివాసరావు, రావిపాటి సాయికృష్ణ పాల్గొన్నారు.

కెనాల్‌లో దూకి వృద్ధుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-తాడేపల్లి : రైల్వే బ్రిడ్జి సమీపంలో బకింగ్ హమ్ కెనాల్‌లో దూకి ఓ వృద్ధుడు (75) త్మహత్యకు పాల్పడ్డాడు. కొత్తూరు ప్రాంతానికి చెందిన చలవాది నాగేశ్వరరావు మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

భూ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలోని జడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఆవాస ప్రాంతాల భూ సర్వే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మతో కలిసి ప్రారంభించారు. పట్టణంలో భూ సర్వే వివరాలను రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకుని సర్వే కోసం వినియోగించే డ్రోన్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా రాష్ట్రంలో జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం ద్వారా భూములు సర్వే చారిత్రాత్మక కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే వ్యవసాయ భూములను హక్కుదారుల ముందే రీ సర్వే చేసి శాశ్వత భూహక్కు కల్పించామని పేర్కొన్నారు. ఇప్పటి నుండి పట్టణ ఆవాస ప్రాంతాలలో భూ సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. రీ సర్వే ద్వారా భూ వివాదాలు శాశ్వత పరిష్కారంతోపాటు భూ యజమానులకు జియో కోఆర్డినేట్స్‌తో పాటు క్యూఆర్ కోడ్‌తో కూడిన హక్కుపత్రాలను అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే నిర్వహించేటప్పుడు ఆవాసాల యజమానులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పొన్నూరు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్ రాధ, ఇన్చార్జి తాసిల్దార్ రత్నం, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ సభ్యులు షేక్ సైపుల్లా, మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీవో భవనం మారుతి శేషమాంబ, రెవెన్యూ సిబ్బందితో పాటు వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : పోలియో మహమ్మారిని భారతదేశం నుంచి పూర్తిగా తరమికొట్టాలని కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ సీహెచ్ హనుమంతరావు పిలుపునిచ్చారు. బుధవారం వర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వడ్డేశ్వరంలో ఇంటింటికి వెళ్లి పోలియో టీకాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో టీకా వేయించాలని, ఏ విధంగా టీకాలు ఇప్పించాలో వివరించినట్లు సలహాదరు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తెలిపారు. పిల్లలకు తల్లిదండ్రులు నిర్ణీత సమయంలో పోలియో టీకాలు ఇప్పించి పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సలహాదారు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లను వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.జగదీష్, సాక్ డైరెక్టర్ పి. సాయి విజయ్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూతు రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి. శ్రీకాంత్ రెడ్డి అభినందించగా పి. సురేష్, జి.చంద్రశేఖర్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

30 నుంచి కెఎల్‌యూలో జాతీయ క్రీడలు



విశాలాంధ్ర-తాడేపల్లి : కెఎల్ విశ్వవిద్యాలయం క్రీడల విభాగం అధ్వర్యంలో కోనేరు లక్ష్మయ్య మెమోరియల్ ట్రోఫీ 2023 బ్రోచర్‌ను బుదవారం విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ అధికారికంగా విడుదల చేసినట్లు క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు. జనవరి 30నుంచి ఫిబ్రవరి 1వ తేది వరకు జరిగే ఈ జాతీయ క్రీడల్లో భాగంగా పురుషుల విభాగంలో బాడ్మింటన్ సింగిల్, డబుల్, కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్ బాల్, ఖో ఖో, చదరంగం నిర్వహిస్తుండగా మహిళల విభాగంలో చదరంగం, బాడ్మింటన్ సింగిల్, ఖో ఖో క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 9177691248 ఫోన్ చేసి తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. వైస్ చాన్సలర్ డాక్టర్.జి.పార్ధసారధివర్మ, ప్రో.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కె.రామకృష్ణరావు, సిఎస్ఇ విభాగ అధిపతి డాక్టర్ టి.పవన్ కుమార్, సలహాదారు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.

జీవో 1 రద్దు చేయాలి: టీడీపీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకొని వెంటనే జీవో నెంబర్ 1 ని రద్దు చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 1 ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక లాడ్జి సెంటర్ కూడలి వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు.

ప్రగతినగర్ వాసులకు ఇళ్ల పట్టాలివ్వాలి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరంలోని శివారు ప్రాంతమైన ప్రగతినగర్ కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, కాలనీ వాసులకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. గుంటూరు ప్రగతినగర్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పేద ప్రజలు నివాసం ఉంటున్న ఈ ప్రాంతానికి ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర నాయకులు నూతలపాటి చిన్న, అమీర్ వలి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు ప్రారంభం

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని పిచికలపాలెం రెవెన్యూ పరిధిలో రీసర్వే పనులను తహసీల్దార్ జాన్ సైదులు బుధవారం ప్రారంభించారు. ఓఆర్ఎస్ ఛాయా చిత్రాలను పరిశీలించి, రీసర్వే పనులను పారదర్శకంగా నిర్వహించాలని విలేజ్ సర్వేయర్లకు సూచించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పిచికలపాలెం రెవెన్యూ పరిధిలో 3505.23ఎకరాల భూవిస్తీర్ణం ఉందని, ప్రస్తుతం ఒక టీంతో రీసర్వే పనులు జరుగుతాయని తెలిపారు. కనమర్లపూడిలో 95శాతం, పోట్లూరులో 75 శాతం, వేల్పూరులో 50శాతం, శానంపూడిలో 25 శాతం మేర రీసర్వే పనులు పూర్తయ్యాయని, నాలుగు రెవెన్యూ గ్రామాలలో రీసర్వేని వేగవంతం చేసి ఫిబ్రవరి నెలాఖరుకు రైతులకు భూహక్కు పత్రాలు అందిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాలలో రైతులకు 9(2) ఫారం ద్వారా భూవిస్తీర్ణం తెలియజేసి, ఏవైనా అభ్యంతరాలుంటే మొబైల్ మెజిస్ట్రేట్ కి దరకాస్తు చేసుకొనేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. గ్రామాలలో రైతులు పాల్గొని పొలం హద్దులు చూపించి రీసర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. సర్పంచ్ తిరువీధి శివకుమారి రమణారావు, డిప్యూటీ సర్వేయర్ తుంగా శ్రీనివాసరావు, వీఆర్వో అమల, విలేజ్ సర్వేయర్ సాయి మోహన్ రాజు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రైవేటు ఉపాధ్యాయులకు తాము అండగా ఉంటామని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. చిలకలూరిపేట పట్టణములోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో మంగళవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ ఉపాధ్యాయులు సంఘం, అధ్యాపకుల ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. జాన్ సైదా మాట్లాడుతూ మన దేశములోని మహిళలకు సావిత్రిబాయి పూలే జీవితం ఒక ఆదర్శమని అన్నారు.అసోసియేషన్ వ్యవస్థాపకులు జాఫర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మాస్టర్ మైండ్ తమీమ్, చల్లా యజ్ఞేశ్వర రెడ్డి, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్, గౌంటు శ్రీనివాసరెడ్డి, బివి రెడ్డి, షేక్ కరిముల్లా, కారసాల భాస్కరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ జబ్బార్, సయ్యద్ సుభాని పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలని ఆర్యవైశ్య విద్యానిధి సంఘం కన్వీనర్ పొట్టి శ్రీరాములు చెప్పారు. ఆర్యవైశ్య విద్యానిధి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో విద్యార్థిని పి దీప్తికి రూ.17వేలు ఉపకార వేతనం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదరికం కారణంగా ప్రతిభ గల విద్యార్థులు చదువులకు దూరం కాకుండా ఆర్యవైశ్య విద్యానిధి సంఘం గత 16 సంవత్సరాలుగా ఉపకారవేతనాలు పంపిణీ చేస్తున్నదని వెల్లడించారు. కార్యక్రమంలో విద్యానిధి కార్యదర్శి మాజేటి నరేంద్ర, సభ్యులు పొట్టి బదిరి, కేవీఎస్ కృష్ణుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వ్యాఖ్యలకు ఖండన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు వికాస్‌నగర్‌లో

చంద్రన్న కానుక పేరుతో ఉయ్యూరు ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరు శ్రీనివాస్ నిర్వహిం చిన కార్యక్రమాన్ని సమర్థిస్తూ నంది గామ ఎమ్మెల్యే వసంత కృష్ణప్ర సాద్ చేసిన వ్యాఖ్యలను ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి ఒక ప్రకటనలో ఖండిం చారు. శ్రీనివాస్ సేవాభావంతో చేసిన కార్యక్రమాన్ని కించపరచడం మానుకోవాలని, ఎమ్మెల్యే వ్యాఖ్యా నించడం ఎంతవరకు సమంజసమన్నారు. సామాజిక సేవ ముసుగులో రాజకీయం చేస్తున్న ఉయ్యూరు శ్రీనివాస్‌ను విమర్శించడం ఎందుకు తప్పు అవుతుందో చెప్పాలన్నారు.

కార్యక్రమానికి అనుమతి పార్టీ పేరు మీద తీసుకుని పేదలకు చంద్రన్నకానుకలను పంపిణీ చేస్తానని ప్రకటించడంలో రాజకీయం లేదా అని ప్రశ్నించారు.

ఎంఎల్‌హెచ్‌పీలు పనితీరు మెరుగుపరచుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: ఆరోగ్య ఉపకేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఎంఎల్ హెచ్పీలు తమ పనితీరును మెరుగుపరుచుకొని ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం అన్నారు. మండలంలోని కారుమంచి ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆయన బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఎంఎల్ హెచ్పీలు, ఆరోగ్య, ఆశా కార్యకర్తల పనితీరు, రికార్డులు, ఆన్లైన్ నమోదు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సేవలు తదితర అంశాలను పరిశీలించారు. తల్లిబిడ్డ సంరక్షణ రికార్డులకు, ఆన్లైన్ నమోదుకు వ్యత్యాసాలు ఉండడంతో వెంటనే సవరణ చేయాలని ఎంఎల్ హెచ్పీలకి సూచించారు. వైద్యాధికారి మాట్లాడుతూ వైద్యసిబ్బంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు, బాలింతలకు అందజేసే టీకాలను సకాలంలో అందించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు తగుజాగ్రత్తలు పాటించాలని, సకాలంలో వారికి వైద్యసేవలందించేలా ఏఎన్ఎంలు కృషి చేయాలని తెలిపారు. ఎంఎల్ హెచ్పీ శ్రీదేవి, ఏఎస్ఎం మల్లేశ్వరిబాయి. ఆశా వర్కర్లు పిచ్చమ్మ, మరియమ్మ, కనకవల్లి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

విశాలాంధ్ర-ఈపూరు: అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో పాటు మంచి చదువు లభిస్తుందని సత్యవతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొల్లా వెంకట కోటయ్య అన్నారు. మండలంలోని అంగలూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు పిల్లల సమక్షంలో కేకును కట్ చేసి ముందుగా వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలబాలికలకు దుప్పట్లు, చాపలు, స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట కోటయ్య మాట్లాడుతూ చిన్నారులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పుట్టిన ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. పిల్లలలో శృజనాత్మకతను వెలికితీసి అన్ని రంగాల్లో వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లా సత్యవతి, బొల్లా శ్రీనివాసరావు, బొల్లా రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్ కే అరుణకుమారి, ఆయా, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర, తెనాలి : పురపాలక సంఘం పరిధిలోని వ్యాపారులు చెత్తను రోడ్డు మీద వేయకుండా తమ షాపుల ముందు చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకోవాలని మునిసిపల్ కమీషనర్ జశ్వంతరావు తెలిపారు. బుధవారం మునిసిపల్ కమీషనర్ అధికారులకు, సిబ్బందికి ఉత్తర్వులు జారీచేశారు. బుట్టలను ఏర్పాటు చేశారు. చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకోవడం వలన షాపుల ముందు పరిశుభ్రంగా ఉంటుందన్నారు. పట్టణం సుందరంగా ఉండేందుకు అందరూ సహకరించాలని కోరారు. వ్యాపారుస్తులు పరిశుభ్రంగా ఉంచినట్లైతే పట్టణం పరిశుభ్రతకు నెలవవుతుందని చెప్పారు. ఆరోగ్యశాఖాధికారి డా॥కె.హెలెన్ నిర్మల మాట్లాడుతూ షాపుల ముందు చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకొననివారిని గుర్తించి అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటరీ సెక్రటరీలు, నగరదీపికలు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పట్టణ పరిసర ప్రాంతాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీచౌక్‌లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు సావిత్రిబాయి పూలే సేవలను వివరించారు. తెనాలి, మునిసిపల్ బాయిస్ హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్నారు. ప్రారంభంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జేజేలు పలికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విజ్ఞానంతోపాటు విద్యను అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుని షేక్ మౌలాబిని ఘనంగా సత్కరించి మెమెంటోను బహూకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘ వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్, చుక్కా భానుప్రసాద్, కాసరనేని శ్రీనివాసరావు, చావలి రాంబాబు, ఉపాధ్యాయునిలు రాజరాజేశ్వరి, కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కూలి రేట్ల జీఓ విడుదల చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : పెంచిన కూలీ రేట్ల జీవోని వెంటనే విడుదల చేయాలి ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలి(ముఠా) వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు డిమాండ్ చేశారు. కార్మికులకు పెంచిన కూలి రేట్ల జీవోని విడుదల చేయాలని గుంటూరు నగరంలోని సివిల్ సప్లై గోడౌన్ వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలతో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆంజనేయులు మాట్లాడుతూ కూలి రేట్ల అగ్రిమెంటు పూర్తై సంవత్సరం అయినప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కూలి రేట్ల జీవోని విడుదల చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి రావుల అంజిబాబు, యూనియన్ నాయకులు కోట్ల మరియదాసు, వినుకొండ డేవిడ్, దానం, కాంతారావు, సురేషు, జాన్ బాబు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఈ-చలానా వేధింపుల నుంచి రక్షించండి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజా రవాణా వ్యవస్థలో జీవనాన్ని కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లపై ఈ చలానా వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నగర గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంపాలెం పోలీస్ పెట్రోల్ బంక్ ఎదురు, అదేవిధంగా పాత విజయలక్ష్మి వద్ద నూతన ఆటో స్టాండ్లను బుధవారం ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి, కార్యదర్శి మంగా శ్రీనివాస్‌లు ప్రారంభించారు.యూనియన్ అధ్యక్షులు కురాకుల రాంప్రసాద్, నగర కమిటీ సభ్యులు బత్తుల సురేష్, సీహెచ్ పవన్ కుమార్ పాల్గొన్నారు.